

# అభిమాన(చీ)ర

శ్రీకృష్ణ వరప్రసాద్

నెలాఖ్రరోజున—

ఆఫీసునుండియింటికిమళ్లుతున్నప్పుడు-ఆ రోజు జీతం అందడంతో జేబు నిండుగా వుంది. మనసు వుత్సాహంగా వుంది. జీతం అందిన రోజున యింటికి పళ్ళు, స్వీట్స్ పట్టుకెళ్ళడం నాకు పరిపాటె.

నా కావాళ యెందుకో వాటితోపాటు మరింకేదన్నా కొని శ్రీమతిని ఆశ్చర్యంలో ముంచి తేల్చాలన్న బుద్ధి పుటింది.

'కొనదగినవి, నా జీతంలో కొనగల్గినవి యేఁవిటబ్బా?' మనసు ఆలోచిస్తోంది. ఆలోచిస్తోంటే నాకు పెళ్ళయి శ్రీమతి కాపురాని కొచ్చిన ఈ ఆర్నెల్లలో ఆమెకింతవరకూ "నా సంపాదన తో చీర కొననేదన్న సగంతి గుర్తొచ్చింది.

శ్రీమతి నయమే! సినిమాల మీద వున్న వ్యామోహం చీరెల మీద లేదు.

బజార్లో నడుస్తున్న నన్ను ఒక బట్టల షాపులో షోకేసులోని బొమ్మకి కట్టబడ్డ చీర ఆకర్షించింది. షాపులోకి నడిచి చీర ఖరీదెంతో కనుక్కున్నాను. రేటులో కొద్దిపాటి హెచ్చు వున్నా ఆ చీర బాగా నచ్చడంతో కొనేసేను.

'ఈ చీర సింగారించుకున్న శ్రీమతితో ఈవాళ సెకండ్ షో సినిమా కెళే? ఊహ చాలా తీయగా వుంది. అలా తీయటి వూహలో తేల్తూ యింటికి చేరుకున్నాను.

"అనూ!" పాకెట్ పట్టుకున్న చేతిని నడుము వెనకాల పెట్టుకున్నాను.

"వచ్చారా?" ముందుగదిలో కూర్చుని పత్రికేదో తిరగేస్తున్న శ్రీమతి దాన్ని టీపాయ్‌మీద పడేసి లేచింది.

"టీ చేసుకొస్తా నుండండి" లోనికి నడవబోయిందల్లా నా వంక చూసి ఆగింది.

"ఏఁవిటి దాస్తున్నారు?" నా దగ్గరికి చేరుకుని పాకెట్ లాక్కోబోయింది.

కాసేపు అందంగా ఆడించేక, స్వీట్స్, పళ్ళతోపాటు చీరవున్న పాకెట్‌ని శ్రీమతి చేతుల్లో పెటాను.

పళ్ళు, స్వీట్స్ టీపాయ్‌మీద వుంచేసి చీరవున్న పాకెట్ విప్పింది.

చీర బయటికి తీసింది.

'ఏఁవిటి శ్రీమతి మొహం వెల వెలబోయింది? నా వూహ యిలా తలకిందులయిందేఁవిటి?'

"కొన్నారా?"

"దొంగిలించు కొచ్చే"నని హాస్యమాడ్డానికి ధైర్యం చాల్లేదు శ్రీమతి కంఠంలో కోపానికి.

"అవును. బజార్లో వస్తూ, షోకేసులో బొమ్మకు కట్టి వుంటే చూసేను నీకు చాలా బావుంటుం దనిపించి కొన్నాను."

"మంచి పని చేసేరు."

ఇప్పటికె నా సంతోషించక పోగా ఏఁవిటా నిష్ఠూరం?

"ఎదురింటి రేవతి రెణ్నెల్ల క్రితఁవే కొంది యిలాంటి చీరని. ఎలకలు కొట్టేస్తే దాన్ని పనిమనిషి రాఁవమ్మకి పడేసింది. రాఁవమ్మది కట్టుకుని రోజూ పోజులు! ఇప్పుడు నేను కడితే దానికి తోడవుతాను"

ఇదన్నమాట కారణం?

"నాకు తెలీదుగా!" నాన్నేను.

"మీకు తెలీదా? రోజూ యింటెదుటే మసలే ఆ రాఁవమ్మను చూడ్డంలేదా!"

చూడ్డంలేదని యిప్పుడు గద్దిస్తోంది. చూస్తే అప్పుడూ గద్దిసుంది.

"అయితే నువ్వా చీర కట్టవా?"

"పనిమనిషి కట్టే రకం ఎలా కట్టమంటారు? వాపసిచ్చెయండి!"

"తీసుకోడుగా! పాకెట్ మీద గమనిక కూడా రాసేడు" దిగాలుగా అన్నాను.

"సర్లెండయితే! ఎవరికైనా ప్రెజెంటేషన్‌గా యివ్వొచ్చు." అభయమిస్తున్న ధోరణిలో అంది శ్రీమతి.

చెప్పొద్దూ నాకు చాలా బాధేసింది. నేనెంతో ముచ్చటపడి, శ్రీమతి కడితే చూసి మురిసిపోదాఁవన్న ఆలోచనతో కొన్న చీర, ఎవరికో ప్రెజెంటేషన్‌గా యిచ్చేస్తుందట!

* * *


నెలా పదిహేన్రోజుల తర్వాత-

ఆఫీసులో పనదీ ఎక్కువగా వుండడంతో కొంచెం ఆలస్యంగా యిల్లు చేరుకున్నాను.

దీపాలు వెల్గించే వేళయింది.

ముందుగదిలో శ్రీమతిని చూస్తే చాలా ఆశ్చర్యమయింది.

కళ్ళు తాము చూస్తున్న దృశ్యాన్ని మనసుకు నచ్చచెప్పడానికి ప్రయత్నిస్తున్నాయి. మనసు 'నసేమిరా, నేన్నమ్మ' నంటోంది ఎలాగైతేనేం ఆఖరికవి కాంప్రమైజయ్యేయి.



**LEARN TO SPEAK ENGLISH**

A Unique Correspondence course in 'English and English Conversation' for those who Aspire to rise higher in their career, Business and Social Life. Ask for free Prospectus.

Secretary
**ROYAL INSTITUTE OF ENGLISH,**
4-16-116, 2nd Line, Bharat Pet,
GUNTUR-522 007.

నేను కొన్న చీరలో అప్సరసలా అగుపిస్తున్న శ్రీమతి, "ఏంటిలా చూస్తున్నారు?" అంది.

"ఈ చీర కట్టుకో నన్నావుగా!" నా ఆశ్చర్యానికి కారణం నా నోటి నుండి ప్రశ్న రూపంలో వెలువడే లోపే శ్రీమతి నుండి జవా బొచ్చింది.

"ఇవాళ పక్కింటి పార్వతితో ఓ కొత్త సినిమా మాట్నీ కెళ్ళేను. అందులో నా అభిమాన తార జయ.... అచ్చం యిలాంటి చీరే కట్టింది."

"ఆడవారి మాటలకూ అర్థాలే వేరులే!" అన్నారెవరో.

నేనంటాను:"ఆడవారి చేష్టలకూ అర్థాలే వేరులే!"

## బ్రతుకం

జీవితం ఒక అలల జలధి!
జీవనం ఒక వలల పరిధి!

ఆ అలల్లో యెడా పెడా!
ఆ వలల్లో చెడా మడా!

వలు చేపలూ పడవచ్చు!
తెలి ముత్యాలూ పడవచ్చు!

నత్తగుల్లలూ తగలొచ్చు!
ఉత్తిగుల్లలూ మిగలొచ్చు!

—డాక్టర్ వడ్లమూడి
గోపాలకృష్ణయ్య

# ప్రజాసేవ



## వై.పార్థసారధి

సుబ్బారావు బస్ స్టాండ్‌లో నిలబడి చుట్టూ చూశాడు. తమ ఊరి వాళ్ళెవరూ కనపడలేదు. అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. బస్సులన్నీ "ప్రజా సేవయే మా కర్తవ్యం" అన్న బోర్డులు తగిలించుకొని నిలబడి వున్నాయి - వెళుతూ ఉన్నాయి.

జేబుల్లో చేతులు పెట్టి మళ్ళీ వెతికి వచ్చిన చిల్లరంతా లెక్క చూశాడు. సరిగ్గా రూపాయి ఇరవై పైసలే ఉన్నాయి. తమ ఊరు వెళ్ళాలంటే ఇంకా పావలా కావాలి. అప్పటి వరకు వెధవ ఖర్చు చేసినందుకు తనని తానే తిట్టుకొన్నాడు సుబ్బారావు. అతని ఆలోచనల్ని చేదిస్తూ బస్సు వచ్చింది.

అందరితోపాటు బస్సు ఎక్కేడు. తమ ఊరికంటే ముందు ఊరైన కోటగిరిలో దిగి లెఫ్ట్, రైట్ కొడదామన్న ఆలోచించి ఓ మీసాలాయన ప్రక్కన కూర్చున్నాడు. కండక్టరొచ్చి బుంగ మీసాలాయన దగ్గర రూపాయిన్నర తీసుకొని రూపాయి టిక్కట్టిచ్చి గారపళ్ళు బైటపెట్టి "పంటమంచొస్తన్నానని చెప్పండి" అన్నాడు. మీసాలాయన తలూపి రూపాయి టిక్కట్టు జేబులో పెట్టుకొన్నాడు. సుబ్బారావు కళ్ళు మెరిసాయి! కండక్టరుతో 'కోటగిరి' అని ఓ ఫోజుకొట్టి ఓ రూపా యిచ్చాడు. కండక్టరు యిచ్చిన టిక్కెట్టు జేబులో పెట్టుకొని మనసులో బాధంతా వెళ్ళిపోగా హాయిగా కూర్చున్నాడు. ప్రజాసేవ చేయడానికి బస్సు కదిలింది.

బస్సు కోటగిరి చేరింది. దిగేవాళ్ళంతా దిగారు. సుబ్బారావు మాత్రం దిగలేదు. ఎలా గుర్తుంచుకున్నాడో కండక్టరు అడిగాడు "సార్ మీరు ఇక్కడివరకే టిక్కెట్టు తీసుకొన్నారుగదా" అని.

ఎవరో పిచ్చివాణ్ని చూసినట్టు ఫోజుపెట్టిన సుబ్బారావు "చాలు చాల్లేవయ్యా! నా దగ్గర రూపాయిన్నర తీసోక్కొని రూపాయి టిక్కట్టుకోసి పంట మంచొస్తన్నామని చెప్పమని ఇంకా మాట్లాడతన్నావ్" అన్నాడు గట్టిగా.

మీసాలాయనతోబాటు మరికొందరు సుబ్బారావుకు సపోర్టుగా "మా తాన(దగ్గర) కూడా రూపాయ్యాతాన తీసోక్కొని రూపాయి టిక్కట్టు ఇచ్చినావు గదనే" అంటూ లేచారు.

అన్ని తలలూ కండక్టరు వైపే చూడసాగాయి. "అంతే లెండి. అంతే అంతే—నేనే పొరపడ్డాను" అనుకుంటూ వెళ్ళిపోయాడు కండక్టరు. బస్సు గమ్యం చేరింది.

ప్రజాసేవ చేసే ఇలాంటి బస్సులు చిరకాలం క్షేమంగా వుండాలని కోరుతూ సుబ్బారావు బస్సు దిగేడు. ●

ఉచితము! ఉచితము!

**తెల్ల మచ్చలు**

అన్నిరకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మం మామూలు రంగు పొందును. ప్రచారం నిమిత్తం ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి.

Krishna Chandra Vaidaya (AJ)
P. o Katri Sarai (GAYA) INDI

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

**తెల్ల వెంట్రుకలు**

మా ఆయుర్వేద చికిత్స మీ వెంట్రుకలు తెల్లబడకుండా ఆపుతుంది. మరియు తెల్లని వెంట్రుకలను నల్లగా మారుస్తుంది. 20-9-80 వరకు ఒక సీసా ఉచితం. అటు పిమ్మట ఒక సీసా ధర రు. 14/- 3 సీసాలు రు. 39/- ఇంగ్లీషులో ఇప్పుడే మీ ఆర్డరు పంపండి.

HIND CHIKITSALAYA (B. H. 25)
P.o. Katri Sarai (GAYA)

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, స్వప్నముల బలహీనత, శీఘ్ర స్ఖలనము లకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్
బి. బి. రోడ్, తెనాలి. ఫోన్: 700. 1010.

SUVARNA